


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 23 డిసెంబరు 2024

# కొల్చారం మండలంలో ... గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ









- బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగారు భవిష్యత్ ను ఇవ్వాలని మనసారా కోరుతున్నా
- మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో పౌరుడిగా ఎదగాలని కోరుతున్నా
- కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థిని లు నిరంతరం శ్రమించాలి

మిగతా 4లో

## బీహెచ్ఈఎల్ సెకండరీ హై స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 1979 బ్యాచ్ లో ఒకరుగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు





మిగతా 8లో

## మెదక్ చర్చి 100 సం.లు గా విశ్వాసం, నమ్మకం,దేవుని కృపకు మార్గనిర్దేశనం

: గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

: గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు





- అనేక మంది జీవితల మార్పుకు శ్రీకారం విజయానికి ,క్రీస్తు బోధనలకు జీవం ఇచ్చే ప్రతీక శాంతి కోరేవారికి మెదక్ చర్చి ప్రతీక ం

మిగతా 5లో

## వీఆర్వో వ్యవస్థ లేక గ్రామాల్లో చాలా తప్పిదాలు



- రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ
- వీఆర్ఏ, వీఆర్వోలు లేకుండా రెవెన్యూను ఊహించలేం
- రానున్న రోజుల్లో 11 వేల మంది వీఆర్వోలు
- భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం - తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి

మిగతా 8లో

# పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్‌లు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని సంస్కార విద్యాలయం.. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో ఆదివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు గణిత శాస్త్రం పై ఎగ్స్ బిట్ లు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.. విద్యార్థులు గణిత శాస్త్రంలో రాణించాలని.. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని పలువురు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. మాజీ ఎంపీటీసీలు సుభాష్ గౌడ్.. రాజేశ్వర్.. నాయకులు రాయిని మధు.. దానం పల్లి నారా గౌడ్ . వి్గ్రా0 రాజన్ గౌడ్. దాచా సంగమేశ్వర్ పెరుమాండ్లు గౌడ్ . రాజశేఖరరెడ్డి.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరప్ప సీతారామారావు విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పదవి లేకపోయినా నిరంతరం ప్రజల కోసమే సేవా కార్యక్రమాలు బిఆర్ఎస్ సర్పంచ్ తాజా మాజీ శ్రీలత రాజారెడ్డి



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండ్రెడ్డి పల్లి గ్రామంలో ఎస్సీ వార్డ్ లో గత నెల రోజులు గా మంచి నీరు రాక ఇబ్బంది పడుతున్నారు, అధికారులకి చెప్పిన పట్టించుకోకపోవడం తో, బి ఆర్ ఎస్ తాజా మాజి సర్పంచ్ శ్రీలత రాజి రెడ్డి తన స్వంత నిధులతో బోరు రిపేర్ చెయ్యించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన అధికారం లేకపోయినా గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటాను అని గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం నుండి డబ్బులు రాకున్నా నా సొంత ఖర్చులతోనే గ్రామ అభివృద్ధిని చేశానని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్, పార్టీ అధ్యక్షులు రేపల్లె ప్రశాంత్, యాదగిరి, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు పవన్, నారా గౌడ్ , స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మీయ అనురాగాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు

## - ఆత్మీయ అనురాగాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ 1996-97 పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలిసీ తెలియని వయస్సులో ఉన్న పిల్లలకు విద్యాబుద్దులు నేర్పడమే గురువుల బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించి సన్మానించి జ్ఞాపికలను అందజేయడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. చీకటిలో వెలుగులు నింపడమే గురువుల కర్తవ్యమని అన్నారు. వివిధ రంగాలలో ఉన్న వారు సమాజానికి సేవ చేయాలని సూచించారు. 28 సంవత్సరాల తరువాత కలుసుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పృథ్వీ రాజ్, కిష్టయ్య, జగదీష్ ల తో పాటు పూర్వ విద్యార్థులు



నక్క నరేష్, కాస ప్రకాష్, సత్తు బాల్ రెడ్డి,తోట మహిపాల్ రెడ్డి, పబ్బోజు రమేశ్, సాన చంద్రం, వంజరి నర్సింలు,నంద్యాల వెంకట్ రెడ్డి, తోట వెంకట్ రెడ్డి, అందే రామచంద్రం, గన్నాల యాదగిరి , తోట వెంకట్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ క్రీడాకారునికి ఘన సన్మానం

## - రెహమాన్ జాతీయస్థాయిలో ఎంపిక అవడం జిల్లాకే గర్వకారణం

## - అభినందించిన వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజీ అనంత కృష్ణ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణ ప్రాంతానికి చెందిన అబ్దుర్ రెహమాన్ ఈ నెల 6, 7 తేదీన భూపాలపల్లిలో జరిగిన 9వ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు ఆదివారం వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారుడు అబ్దుర్ రెహమాన్ ను ఘనంగా సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తోపాజి అనంతకృష్ణ మాట్లాడుతూ అబ్దుర్ రెహమాన్ అతి చిన్న వయసులో జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థిని అభినందిస్తున్నామని, అదేవిధంగా రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, తోపాజి హరీష్, విద్యాసాగర్, పాండురంగం, మిరియాల మల్లయ్య, అక్షింతల మధు, కే. అశోక్, ఏ. కృష్ణమూర్తి, శ్రీధర్, ఆకుల రేవంత్, సుధాకర్ తో పాటు వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సంగారెడ్డి పట్టణ కిరాణా వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంతో పాటు నస్కల్ గ్రామంలోని 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట, నస్కల్ గ్రామాలలోని సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి ఇరు గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని కోహెడ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పెంబర్తి నవీన్, నెల రోజుల క్రితం కోహెడ నుండి సిద్దిపేటకు వచ్చుచుండగా చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీం నగర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగి అకాల మరణం చెందాడు, ఉమ్మడి మెదక్ జిల్లా 2012 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుళ్లు అందరూ కలిసి ఆదివారం రోజున నవీన్, కుటుంబ సభ్యులకు తమవంతు సహాయంగా 5 లక్షల రూపాయలను నవీన్ ఇద్దరు పిల్లలపైన డిపాజిట్ చేసి మానవత్వాన్ని చాటారు. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కానిస్టేబుళ్లు సుమారు 50 మంది పాల్గొన్నారు.

# జిన్నారంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల మహానయీమ్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాస్టర్ జోసెఫ్ కమ్మినేని ముఖ్య అతిథిగా హాజరై సందేశాన్ని అందజేశారు. అనంతరం గ్రామ నాయకులు, క్రైస్తవ సంఘం ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రీస్తు జీవన చరిత్రను వివరిస్తూ చిన్నారులు అద్భుతంగా నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. చిన్నారుల నృత్యాలు గ్రామస్తులను అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను నిర్వాహకులు యాదగిరి నరేందర్ నీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, యువజన నాయకులు నరేందర్ గౌడ్ , క్రైస్తవ సంఘం ప్రతినిధులు , మహిళలు , చిన్నారులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు ఉచితంగా ఆన్లైన్ సేవలు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిటిజన్ ఆన్లైన్ సేవలను ఆదివారం ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత ఆన్లైన్ సేవలను స్వయంగా అందజేశారు. ఉచితంగా ఆధార్ కార్డు , పాన్ కార్డు , ఓటర్ ఐడి కార్డు , ఆరోగ్య బీమా కార్డు , లేబర్ ప్రమాద బీమా కార్డు , రేషన్ కార్డులను ఆన్లైన్లో దరఖాస్తులు చేశారు. నేడు కూడా సేవలను అందించనున్నట్లు చైర్మన్ తెలిపారు. మొదటి రోజున దాదాపు 182 మంది ఆన్లైన్ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన ఏడుగురు కొత్త కానిస్టేబుల్లు



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఏడుగురు కొత్త కానిస్టేబుల్లు విధుల్లో చేరినట్టు మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుల్ల లను ఎస్ఐ షేక్ మహబూబ్ ప్రత్యేకంగా అభినందించారు. విధుల్లో చేరిన కానిస్టేబుల్లు నిబద్ధతతో పనిచేసి విధి నిర్వహణలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు.

# త్వరలో మీ లెక్కలెంటో స్థానిక ప్రజలు తేలుస్తారు

**- మాజీ జెడ్పిటిసి వ్యాఖ్యలపై మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఫైర్ - మిషన్ భగీరథ పనులపై చర్చకు రాలేరని ఎద్దేవా**

**- అభివృద్ధిపై చర్చకు మేము ఎక్కడికైనా సిద్ధం - బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కౌంటర్ ఎటాక్**



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజా సమస్యలు పట్టించుకోకుండా శిలాఫలకాల ఏర్పాటుపై బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.ఈ మేరకు ఇటీవల కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై కాకుండా మిషన్ భగీరథ పైప్లైన్ పనులపై మున్సిపల్ ప్రజల ఒత్తిడి మేరకే ప్రెస్ మీట్ లో ప్రశ్నించడం జరిగిందని దీనిపై ఓపెన్ సవాల్ విసిరినట్లు చెప్పారు. ప్రజా క్షేత్రంలో తాము చేసిన సవాల్'ను స్థానిక బీఆర్ఎస్ నాయకులు స్వీకరించకుండా ముఖం చాటేసారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిషన్ భగీరథ నీటిని విడుదల చేసిన మాట వాస్తవమేనని కానీ అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ పనులను పెట్టుకొని శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని చెప్పలేదని విషయాన్ని సూటిగా ప్రశ్నించారు. మున్సిపాలిటీలో బాగున్న రోడ్లను ధ్వంసం చేయడం ఎందుకని, ఎక్కడైతే పైప్లైన్ కోసం తవ్వడం జరిగిందో అక్కడ మరమ్మతులు చేసుకుంటే కొన్నేళ్లపాటు సమస్యలు రావంటూ అడగడం జరుగుతుందన్నారు. మిగతా వార్డులలో చాలా చోట్ల డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యల ప్రస్తావిస్తే తప్పుపడుతూ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని వ్యాఖ్యానించడం ఎంతవరకు సబాబు అని ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎక్కడ అడ్డుపడింది కౌన్సిల్ సమావేశాల్లో ఇష్టారాజ్యంగా తీర్మానాలు చేసుకుంటూ పక్షపాతంగా వ్యవహరించిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. సమావేశాల్లో పాలకవర్గ కౌన్సిలర్లు సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. వీళ్లకు ప్రజా సమస్యలు పట్టవన్నారు. ఒకవేళ సమస్యలపై గొంతు ఎత్తి మాట్లాడితే, సభను ఉద్దేశించి మాట్లాడాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలు మాట్లాడితే అవగాహన లేనట్టా, ఉన్నట్టా మీ విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. చౌకబారు రాజకీయాలు చేయడం తప్ప సమస్యల పరిష్కారానికి చేసింది ఏమీ లేదన్నారు. మాకు ప్రజా సమస్యలపై అవగాహన ఉంటే మీకు కేవలం దోచుకునే అవగాహన మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. మరి ఈ వ్యవహారంపై ప్రజలు ఎవరు కావాలో త్వరలో తేల్చుకుంటారన్నారు. పేద ప్రజల రక్తపు బొట్టు తాగడమే మీకు తెలుసు. మున్సిపాలిటీలో దాదాపు 1,500 ఫ్లాట్ల వరకు సొంత ప్రయోజనాల కోసం, అటు గండిగుడం వరకు, ఇటు సర్వీసు రోడ్డు వరకు కతం చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. సామాన్య ప్రజల సమస్యలు విస్మరించి అధికార ధన దాహంతోనే రాజకీయాలు చేయాలనుకోవడమే మీకు తెలుసని అవహేళన చేశారు. సమస్యలు లేవని చెప్పడం వారి అవివేకానికి పరాకాష్టన్నారు. సవాల్ విసిరిన, రాకుండా ప్రగల్బాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. నేను సర్పంచ్'గా బస్టాండ్ ఏర్పాటు చేస్తే, అది కూడా ఉండొద్దన్న ఉద్దేశంతో గాంధీనగర్లో సంపు కట్టినా, బస్టాండ్'లో మిషన్ భగీరథ సంపు కట్టినా, వచ్చే నీరు అవేకదా అని మండిపడ్డారు.ఈ వ్యవహారంపై ఎమ్మెల్యేతో మాట్లాడి ఆరు నెలలు నిర్మాణం కాకుండా అడ్డుకున్నామన్నారు. బస్టాండ్ లేకపోతే సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని ముందే గ్రహించినా, వాళ్ల పంతం నెగ్గించుకునేలా ముందుకు వెళ్లారు.ఇదే బస్టాండ్ వద్ద మీటింగ్ల సమయం అనేది కాకుండా, రవాణా సౌకర్యం , అన్ని విధాలుగా జనాలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తే అలాకాకుండా వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం వారి తీరు ఏంటో అర్థం కావడం లేదన్నారు. స్కూల్ గ్రౌండ్ కోసం 6ఎకరాలు నాడు కేటాయించాం. హరితహారం కోసం పెద్ద ఎత్తున 30నుంచి 40 లక్షలు కేటాయించారు. మరి చెట్లు ఎక్కడ నాటారో చూపాలన్నారు. నాడు పంచాయతీ బడ్జెట్ రెండు కోట్ల లోపు ఉంటే, నేడు మున్సిపాలిటీలో 24 కోట్ల బడ్జెట్ను ఏమి చేశారు? ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ప్రజాధనం స్వాప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడమే తప్ప చేసిందేమీ లేదన్నారు. మున్సిపాలిటీలో సమస్యలు ఉన్నాయనే విషయాన్ని



వాస్తవంగా ఒప్పుకోవాలని హితవు పలికారు. ప్రజాధనాన్ని దోచుకొని తిన్న మీరు నన్ను ప్రశ్నిస్తారా? జనాలు మీకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. నువ్వు నీ వెనకున్నోళ్లు చప్పట్లు కొట్టుకుంటూనే ఉండాలని హెచ్చరించారు. ఇప్పటికే బొల్లారాన్ని అన్ని విధాల స్వాహా చేశారని, గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన డబ్బులను సైతం దిగమింగి కాంగ్రెస్'ను గెలిపించిన విషయం గుర్తుంచుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఇక మీ రాజకీయ భవిష్యత్తుకు సమయం దగ్గర పడిందన్నారు. ఇలాంటి దుర్మార్గులకు సరైన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. అసలు మూడో వార్డులో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపాలన్నారు. రోడ్లు తవ్వి అస్తవ్యస్తంగా తయారు చేయడమే కాకుండా పైప్ లైన్'ల పేరిట రోడ్డుపై చేరుతున్న నీటితో నిత్యం జనాలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకుడా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మీరిచ్చిన సవాల్ను స్వీకరించి గాంధీ విగ్రహం దగ్గరకు వచ్చాం. మరి నువ్వెక్కడున్నావ్? డప్పు కొట్టుకునే మాటలు చెల్లెవు. అభివృద్ధి మీద పోరాటం ఎక్కడినుంచైనా మేము సిద్ధం. సమస్యలపై బీసీ కాలనీ నుంచి ఐడిఏ కాలనీ వరకు ఎక్కడికి రమ్మన్నా వస్తాం చర్చిద్దాం. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి సంవత్సరం గడుస్తోంది. నిధులు వస్తున్నవి కాంగ్రెస్ ప్రభుత్వానివి. ఈరోజు రోడ్లేస్తున్నవి కాంగ్రెస్ తరపున, రేపు ఇండ్లు కూడా కాంగ్రెస్ తరపున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక నువ్వు నీ తమ్ముడు పోయిన విధంగానే ముల్లె మూట సర్దుకొని పోవాల్సిన టైం దగ్గర పడిందని హెచ్చరించారు. నీకున్న సమయం ఒక్క నెల రోజులు మాత్రమే, ఈలోగా ఏం చేసుకుంటావో చేసుకో... మేమేంటో చూపిస్తాం అని బీఆర్ఎస్ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డులలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అండగా ఉండి తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, కార్మిక నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, రమణయ్య, మాజీ ఎంపీటీసీ రాజు, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, రాజు, శేఖర్, లక్కన్, రవితేజ, శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ బషీర్, ఇమ్రాన్, ప్రవీణ్, నవీన్, ఆటో యూనియన్ నాయకులు, పరిశ్రమ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మ హత్య చేసుకున్న వృద్ధుడు



తోగుట, మేజర్ న్యూస్: మధ్యానికి బానిసై వృద్ధుడు ఆత్మహత్య కి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని పెద్ద మాసంపల్లి వడ్డెర కాలనీలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ రవికాంత్ రావు కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బోదాసు మల్లయ్య( 59 ) మృతి వ్యవసాయం గత కొద్ది కాలంలో మద్యానికి బానిసై ఈ నెల 21 న రాత్రి8.30 సమయంలో మద్యం సేవించి ఇంటికి రాగా కుటుంబ సభ్యులు ఇలా రోజు మద్యం తాగడం మంచి పద్ధతి కాదని మందలించగా తడకపల్లి లో ఉన్న మనమని దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పు వెళ్లి అదే రోజు రాత్రి గ్రామ శివారులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా బోదాసు నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# శ్రీ కేతకి లేడీస్ ఎంపోరియమ్ పూజా కార్యక్రమం

**- పాల్గొన్న పులిమామిడి రాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీ,10వ వార్డు నందు బగిలి శ్వేత – విష్ణు వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కేతకి లేడీస్ ఎంపోరియంను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటికాలంలో నిత్యం పెరిగే ఖర్చులకు గాను భర్తకు చేదోడు వాదోడుగా భార్య కూడా సంపాదిస్తే కుటుంబం మీద భారం పడకుండా ఉంటుందని ఈ సందర్భంగా పులిమామిడి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, బామిని రవి కుమార్, నర్సింలు గోల్డ్ స్మిత్, ప్రతాప్ రెడ్డి, తాలెల్మ రాము, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాలి అనిల్కుమార్ జన్మదిన వేడుకలు



రామచంద్రాపురం మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పఠాన్ చేర్ నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీలో మహిమ మినిస్ట్రీ అనాథాశ్రమంలో చిన్నారులతో కలిసి అనిల్కుమార్ కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గాలి అనిల్కుమార్ మాట్లాడుతూ అనాధ శరణాలయంలోని చిన్నారులతో కలిసి తన పుట్టిన రోజును జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలా తన పుట్టిన రోజును అనాథాశ్రమంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు ఇవ్వని పిఆర్ ఏఈ పై ఉన్నతాధికారులకు నివేదిక

**- రికవరీ రూపాయలు 42వెయ్యిలు**

**-29వెయ్యిల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి పెనాల్టీ**

**- అడిషనల్ డిఆర్డిఓ రంగాచారి**

రేగోడు మేజర్ న్యూస్: ఎన్ఆర్ఈజీఎస్ లో జరిగిన పనులపై రికార్డులు ఇవ్వని పిఆర్ ఏఈ పై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని అడిషనల్ డిఆర్డిఓ రంగాచారి ఆదివారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన 14 వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశంలో తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ రేగోడు మండలంలోని 18 గ్రామపంచాయతీలలో2024 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులు మరియు సిసి రోడ్డు పనులు మొత్తం 4 కోట్ల 93 లక్షల 87 వేల రూపాయల పనులు జరిగాయని, సిసి రోడ్డు పనులు 1కోటి 79 లక్షల 87వెయ్యిలు చేపట్టడం జరిగిందని ఈ పనుల నివేదిక పంచాయతీరాజ్ శాఖ తనఖీ లో పొందుపరచలేదని తెలిపారు. 42 వేల రూపాయలు రికవరీ ఉందని, 29




వెయ్యిలు సిబ్బందికి పెనాల్టీ వేయడం జరిగిందని అడిషనల్ డిఆర్డిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎం రాజేందర్ రెడ్డి, ఎస్ఆర్పి జీవన్ ,ఆడిటర్ సంపత్, ఎంపీడీవో సీతా రావమ్మ, ఏపీవో జగన్మోహన్ సింగ్, ఈసి జగదీష్ ,టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,ఏఎంసి డైరెక్టర్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

- బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగారు భవిష్యత్ ను ఇవ్వాలని మనసారా కోరుతున్నా
- మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో పౌరుడిగా ఎదగాలని కోరుతున్నా
- కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థిని లు నిరంతరం శ్రమించాలి






కొల్చారం మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించి కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి



సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు. క్రీడలలో బ్యాడ్మింటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇస్తామన్నారు. చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ... దేశప్రగతి విద్యార్థుల తరగతి గదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యను ఇష్టత తో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్



పాఠశాలల లక్ష్యాలను ప్రశంసించారు. నరసాపురం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల,క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఘనంగా సన్మానించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రెటరీ అలుగు వర్షిణి అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ, జిల్లా అధికారి, కార్యాలయం...మెదక్ వారిచే జారిచేయనైనది.

# పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్న డ్రగ్స్ నీ తరిమివేయాలి

- కమలాకర్ రెడ్డి కి వెల్లువెత్తిన ప్రశంసల జల్లు
- పిల్లల ప్రవర్తన పై తల్లి దండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి ఉండాలి
- యువత పైననే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది
- మత్తు అనేక అనర్థాలకు దారితీస్తుంది
- సమాజంలో మత్తు మహమ్మారిని తరిమి వేయాలి
- ఆరోగ్యమే మహాభాగ్యము
- ఆరోగ్యంగా ఉంటే అన్ని సాధించవచ్చు
- దిన చర్యలో రన్నింగ్ నీ అలవాటు చేసుకోవాలి
- రన్నర్స్ కు ఘనంగా సన్మానం
- జ్ఞాపికల అందజేత

*: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషనర్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య*

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : డ్రగ్స్ నిర్మూలన పై పోరుబాట చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషనర్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్,యాంటీ డ్రగ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో ఈనెల 10 న మండల పరిధిలోని ధర్మారంలో ప్రారంభమైన 2 కె రన్ ముగింపు కార్యక్రమ%శీ% ఆదివారం రోజున మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని సంసారాలలో డ్రగ్స్ మహమ్మారి చిచ్చు పెడుతుందని అన్నారు.పిల్లల ప్రవర్తన పై తల్లి దండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి ఉండాలని తెలిపారు.యువత పైననే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని సూచించారు.మత్తు మహమ్మారికి బానిసై ఎంతో మంది జీవితాలు రోడ్డు పాలవుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.సమాజంలో మత్తు మహమ్మారిని తరిమి వేయాలని పిలుపు నిచ్చారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించవచ్చునని పేర్కొన్నారు.దినచర్యలో రన్నింగ్ నీ అలవాటు చేసుకోవాలన్నారు.విదేశాల



నుండి డ్రగ్స్ మన దేశానికి చేరి పెను భూతంగా ఎ్రిణవ ిం ంచి ం దన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేస్తున్న సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్,యాంటీ డ్రగ్స్ యూత్ వారిని అభినందిం చారు.గత పది రోజులుగా మండలంలో గ్రామ గ్రామాన నిర్వహించిన యాంటీ డ్రగ్స్ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించి యువకులకు, ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించిన తోట కమలాకర్ రెడ్డి కి ప్రశంసల జల్లులు వెల్లువెత్తాయి. అనంతరం మారథాన్ లో విజేతలుగా నిలిచిన పలువురు రన్నర్లను,సిద్ధిపేట రన్నర్స్




అసోసియేషన్ సభ్యులను స్థానిక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఎలుముల దేవరాజు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోట అంజిరెడ్డి,స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ రంగనబోయిన రాములు, మాజీ వైస్ ఎంపిపి పోలీసు రాజులు,నవజ్యోతి స్వచ్ఛంద సంస్థ అధినేత బొంపల్లి మనోహర్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్యోతి వాస్తు విద్యా పీఠం ఆధ్వర్యంలో ఘనంగా దత్త వ్రత క్రతువు కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పసల్వాది శివారులోని శ్రీ జ్యోతి వాస్తు విద్యా పీఠం ఆధ్వర్యంలో మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో అనగా దత్త వ్రత క్రతువు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమంలో అత్యద్భుతంగా నిర్వహిస్తున్న ఈ వ్రత క్రతువులో 215 గ్రామాల నుండి 2400 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి ని అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత రెడ్డి సహకారంతో మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వడ్ల శేఖర్ అల్లుడైన మహేష్ కు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం కొరకు రూ: 100000 ఒక లక్ష రూపాయల ఎల్ఓసి నీ ఆదివారం నాడు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల్ ప్రెసిడెంట్ ప్రతాప్ గౌడ్, పిల్లి శేఖర్ , వడ్ల శేఖర్ పాల్గొన్నారు. ఎల్ ఓ సి ని అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి.

## చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా దాసరి శ్రీకాంత్



చేర్యాల మేజర్ న్యూస్ చేర్యాల.జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గా దాసరి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా మంచాల చిరంజీవులు గార్లను నియమించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం కౌన్సిలర్లు ఆడేపు నరేందర్ చెవిటి లింగం మార్కెట్ డైరెక్టర్ పాల లక్ష్మినారాయణ మామిడాల నాగరాజు సనాది భాస్కర్ అల్లం రవి వెలుగల నాగరాజు పొతుగంటి ప్రసాద్ ఆంబాల రాములు గౌడ్ వెలుగల నాగరాజు ఎండీ ఖజా ఒగ్గు మల్లేశం పచ్చిమడ్ల వెంకటయ్య అందే నాని బాబు బండి శ్రీనివాస్ గౌడ్ జింకల మోహన్ కొలుపుల యాదగిరి తాటికొండ సదానందం జౌర్ రఘువీర్ వేణు మోహన్ నవాజ్ మల్లిగారి నర్సింలు అంబటి అంజయ్య తుమ్మలపల్లి సంతోష్ తాళ్లపల్లి రమేష్ వినీత్ మహేందర్ రెడ్డి పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ చర్చి 100 సం.లు గా విశ్వాసం, నమ్మకం,దేవుని కృపకు మార్గనిర్దేశనం

● అనేక మంది జీవితల మార్పుకు శ్రీకారం ● విజయానికి ,క్రీస్తు బోధనలకు జీవం ఇచ్చే ప్రతీక

● శాంతి కోరేవారికి మెదక్ చర్చి ప్రతీక : గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

## గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... మెదక్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ ముందుగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ ,అదనపు కలెక్టర్ లు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ గారు ఆదివారం మెదక్ చర్చి కి రాక సందర్భంగా గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తొలుత చర్చి ప్రాంగణంలోకి రాగానే మెదక్ ఆర్డీఓ రమాదేవి గవర్నర్ గారికి పూల బొకె అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘనమైన స్వాగతం పలికారు. గవర్నర్ క్రీస్తు శిలువ వద్దకు వెళ్లి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం గురువులు గవర్నర్ ను శాలువా, చర్చి నమూనా విగ్రహాన్ని గవర్నర్ కు అందజేశారు.మెదక్ చర్చి 100 సం:రాలు పూర్తి అయిన సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సన్మాననీయ అతిథులు, సోదరులు, సోదరీమణులు, మరియు పిల్లలు, ఈరోజు మేడక్ కాథెడ్రల్లో ఈ ఆనందకరమైన సందర్భంగా ఒకటిగా సమావేశమై ఉన్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మేడక్ కాథెడ్రల్ 2024 శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. ఇది కేవలం 100 సంవత్సరాల సంబరమే కాదు, విశ్వాసం, తపన, మరియు భగవంతుని అమోఘమైన కృపకు నిదర్శనంగా నిలిచే ఒక మహత్తర ఘట్టం అని పేర్కొన్నారు.ఈరోజు మనం ఇక్కడ సమావేశమైన ఈ సందర్భంలో క్రీస్తు చెప్పిన మాటలను ఆలోచిద్దాం: “ఎక్కడ ఇద్దరు లేదా ముగ్గురు నా నామంలో కూడి ఉన్నారో, అక్కడ నేను వారితో ఉంటాను.” గత శతాబ్దంగా, మేడక్ కాథెడ్రల్ అనేక మందికి దైవ సాన్నిధ్యానికి కేంద్రంగా నిలిచిందనీ, ఒక విశ్వాసం పెంపొందిన స్థలంగానే కాక అనేకమంది జీవితాలు మారిన ప్రదేశంగా నిలిచిందన్నారు.మేదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో వేశారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ గారు తమ అపారమైన విశ్వాసంతో మరియు దయతో నడిపింపబడుతూ, ప్రజలకు ఉపశమనం ఇచ్చి, భవిష్యత్తు తరాల కోసం ఆశకి సౌధంగా నిలిచే దేవాలయాన్ని నిర్మించే స్వప్నం చూసారన్నారు.గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఏషియా ఖండంలోని అతిపెద్ద చర్చిలలో ఒకటిగా నిలుస్తోందనీ. 5,000 మందికి పైగా భక్తులను ఆశ్రయించే సామర్థ్యం గల ఈ చర్చి, దాని అద్భుతమైన మినారులు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, మరియు స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళా మాత్రమే కాకుండా, ఈ సమాజం ఉమ్మడిగా కలిసికట్టుగా సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిందన్నారు.మేడక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదుబీ ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక. “మీకు తెలిసిన ఈ నా అన్నదమ్ములలో ఎవరికి చేసినా, నాకు చేసినట్లే.” ఈ మాటలకు అనుగుణంగా గత శతాబ్దంగా ఈ చర్చి అనేకమందికి విద్య, వైద్యం, మరియు ఆధ్యాత్మిక మార్గనిర్దేశనం అందించిందనీ గుర్తు చేశారు.ఈ శతాబ్ది ఉత్సవం కృతజ్ఞతతో పాటు, క్రియాశీలతకు పిలుపుగా కూడా నిలుస్తుందనీ. ఈ పవిత్ర స్థలం వారసత్వాన్ని గౌరవించే సమయంలో, దాని ప్రేమ, సేవ, మరియు న్యాయానికి చేసే కృషికి మనమందరం మరోసారి సంకల్పం చేసుకుందమని. “నేను మిమ్మల్ని ప్రేమించినట్లే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి” అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందనీ పేర్కొన్నారు.ఈ శతాబ్ది ఘట్టం మేదక్ కాథెడ్రల్ పనిని కొనసాగించడానికి మనందరినీ ప్రేరేపించాలన్నారు. అవసరమైన వారికి చేయూత అందించటంలో, సామాజిక న్యాయానికి బలంగా నిలవడంలో, ఈ ప్రపంచంలో ప్రేమా దీప్తిని వ్యాపింపజేయడంలో మన కృషి కొనసాగించాలనీ పిలుపునిచ్చారు.ఈ 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన చర్చిలో కృపానుగ్రహాన్ని దేవునికి సమర్పించుకుంటూ, ఈ గొప్ప దేవాలయాన్ని మనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానీ. అలాగే, ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసిన అనేకమంది మిషనరీలు, కార్మికులు, సమాజ నాయకులు, మరియు భక్తుల అంకితభావానికి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుందమన్నారు.క్రీస్తు మాటలను నెరవేరుస్తూ, “మీరు ప్రపంచానికి వెలుగై ఉండాలి. కొండమీద ఒక పట్టణం దాచబడలేదు,” మేదక్ కాథెడ్రల్ ఆ పట్టణంలా నిలిచి, ఆధ్యాత్మిక శక్తి , శాంతిని కోరేవారికి మార్గదర్శిగా ఉండాలని అన్నారు.మేదక్ కాథెడ్రల్ భక్తులందరికీ శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, మరియు పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానారు. మీ అందరికీ ఒక శుభక్రిస్మస్ , నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నారు. “గౌరవం దేవునికి భూమిమీద శాంతి అందరికీ” అనే సందేశం మన ప్రభువైన యేసు క్రీస్తు మనకు అందించారనీ. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నాన్నారు.జై హింద్, జై భారత్ అంటూ ముగించారు. చర్చి కమిటీ సభ్యులు శాలూవాతో సన్మానించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ రోహిత్ రావు,గవర్నర్ కార్యదర్శి దన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇంచార్జ్ శాంతయ్య , చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు సురక్షితమైన తాగునీరు అందించాలని లక్ష్యం

● సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టిన రాజు : పారంభించిన మాజీ సడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: గ్రామస్తులకు సురక్షితమైన తాగునీరు అందించాలని లక్ష్యంతో సొంత ఖర్చుతో బాలవికాస మరమ్మతులు చేపట్టి తాగు నీటిని పున ప్రారంభించామని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోదూరు రాజు తెలిపారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామ బాలవికాస ను మాజీ సుడా చైర్మన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి బాలవికాస రిపేరు రావడం వల్ల గ్రామస్తులు మంచినీటి సమస్య



రావడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. ప్రజలకు మంచినీటిని అందించాలని లక్ష్యంతో గ్రామానికి చెందిన రాజు సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు సురక్షితమైన నీటిని అందించడం చాలా సంతోషకరమని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి ఉచితంగా కార్డు పంపిణీ చేసి రీఛార్జ్ చేయించి ఉచితంగా పంపిణీ చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తు లో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా - టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అని టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడటం సరికాదు అని అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా ఆమె అన్నారు. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్ రాజ్యాంగానికి ఐడియాలజీ కి, బిజెపి వ్యతిరేకం అని అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంతోనే వారు ఆ పదవుల్లో ఉన్నారు అని అన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా బీజేపీ విధానాలు ఉన్నాయని, కులాలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా అందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## రేబర్తిలో బాలవికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు




మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులతో కలిసి బాలవికాస సంస్థ వారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలవికాస వాటర్ ప్లాంట్ ద్వారా సురక్షితమైన మంచినీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, బాలవికాస సంస్థ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బేల్ అయ్యప్ప దేవాలయంలో మహా అన్న సామరాధన

### వేలుదిగి తరలివచ్చిన మాలదారులు భక్తులు

### భక్తులతో కెక్కిరిసిన అయ్యప్ప దేవాలయం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం బిహెచ్ఇఎల్ లోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించే మహా అన్న సామరాధన కార్యక్రమాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు అయ్యప్ప దేవాలయ ప్రగణంలో నిర్వహించిన 57వ మండలి పూజ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మాలదారులు అయ్యప్ప భక్తులు వేలాదిగా తరలివచ్చారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన అయ్యప్ప ఊరేగింపును ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తారు ఊరేగింపుకు ముందు వచ్చే ఆదివారం నాడు నిర్వహించే మహా అన్న సామరాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి బిహెచ్ఇఎల్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అయ్యప్ప మాలదారులతో పాటు సామాన్య భక్తులు అశేషంగా పాల్గొన్నారు ఆదివారం ఉదయం ఆలయ గురుస్వామి పరమేశ్వరుని వీళ్ళే స్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న సామరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా కమిటీ సభ్యులు అన్ని జాగ్రత్తలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ కుమార్ గురు స్వాములు మాలదారులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు


# పాన్కేక్ కిడ్నీల మధ్య క్యాన్సర్ కణితి

## కీహోల్ సర్జరీతో తీసిన ఏఐఎన్యూ వైద్యులు,

### తొలిసారిగా ఇలాంటి సంక్లిష్ట కణితి తొలగింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : నగరంలోని కొంపల్లి ప్రాంతానికి చెందిన 45 ఏళ్ల మహిళకు పుట్టుకతోనే రెండు కిడ్నీలు కలిసిపోయి ఉండడం తో పాటు.. వాటిలో కుడివైపు కిడ్నీ ఉండాల్సిన ప్రదేశంలో కాకుండా కింది భాగంలో ఏర్పడింది. పైగా మామూలుగా కిడ్నీ అంటే చిక్కుడు గింజ ఆకారంలో ఉంటుంది. కానీ ఈ కేసులో మాత్రం అవి పాన్కేక్ మాదిరిగా ఉన్నాయి. 45 ఏళ్లుగా ఆ మహిళ ఇలా పాన్కేక్ కిడ్నీలతోనే జీవిస్తున్నారు. తాజాగా ఆ రెండింటికీ మధ్యలో క్యాన్సర్ కణితి వచ్చింది. పాన్కేక్ కిడ్నీలు ఉండడమే అత్యంత అరుదు. 3.75 లక్షల మందిలో ఒక్కరికి మాత్రమే ఇలా జరుగుతుంది. ఇలాంటి ప్రదేశంలో కేన్సర్ కణితి రావడం మరింత అరుదు. కలిసిపోయిన కిడ్నీలను ఫ్యూజ్డ్ కిడ్నీ అని, వేరే ప్రదేశంలో ఉండడాన్ని ఎక్టోపిక్ కిడ్నీ అని అంటారు. ఇలాంటి సందర్భాల్లో ఆ రెండింటికీ మధ్యలో కణితి ఏర్పడి తే దాన్ని కనిపెట్టడమే చాలా కష్టం. కిడ్నీలకు రక్తసరఫరా చేసే రక్తనాళాలు కూడా ఎక్కడున్నా యో గుర్తించాలి. అందుకే.. నగరంలోని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) వైద్యులు సీటీ స్కాన్ చేసి, దాన్ని ఒక సాఫ్ట్వేర్కు అనుసంధానించడం ద్వారా 3-డి ఇమేజ్ సృష్టించారు. దాని సాయంతో అసలు కిడ్నీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటికి రక్తసరఫరా ఎటు నుంచి జరుగుతోంది, కణితి ఎక్కడుందన్న విషయాలను గుర్తించారు. ఈ వివరాలను ఆస్పత్రికి చెందిన రోబోటిక్ అండ్ యూరో ఆంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం గౌస్ తెలిపారు. కొంపల్లికి చెందిన 45 ఏళ్ల మహిళ వచ్చినప్పుడు పరీక్షలు చేస్తే.. ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లు తెలిసింది. సీటీ స్కాన్ చేసి చూడగా పరిస్థితి మరింత సంక్లిష్టంగా అనిపించింది. దాంతో అప్పుడు 3-డి మోడల్ సృష్టించి దాన్ని పరిశీలించగా.. రెండు కిడ్నీలు కలిసిపోయి ఉండడం, కుడివైపు కిడ్నీ ఉండాల్సిన చోట కాకుండా కింద కటిప్రాంతంలో ఉండడం, ఒక కిడ్నీ ఉండాల్సిన ఆకారంలో కాకుండా పాన్కేక్లా ఉండడం లాంటి సమస్యలు చాలా ఉన్నాయి. ఇప్పుడు ఆ రెండింటి మధ్యలో కణితి ఏర్పడడం లాంటివి గుర్తించాము. సాధారణంగా అయితే ఇలాంటి కణితులను అవి సరిగ్గా ఎక్కడ, ఎంత పరిమాణంలో ఉన్నాయో గమనించడం చాలా కష్టం. అందుకే అత్యంత అరుదుగా చేసే 3-డి మోడలింగ్ పద్ధతిని మేం ఎంచుకున్నాం. దీనివల్ల




శస్త్రచికిత్సకు ముందుగానే చేసుకునే ప్లానింగ్ చాలా సులభం అవుతుంది. ఇలాంటి కేసుల్లో కిడ్నీలో కొంత భాగం గానీ, పూర్తి కిడ్నీని గానీ తొలగించాల్సి ఉంటుంది. అయితే ఈ కేసులో సంక్లిష్టత చూసుకుంటే.. ఇది పాన్కేక్ కిడ్నీ కావడం, రక్తసరఫరా కూడా ఇబ్బందికరంగా ఉండడంతో ఓపెన్ శస్త్రచికిత్స చేయడం కుదరని పని. దాంతో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి కీహోల్ శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం అన్నారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.మల్లికార్జున నాయకత్వంలో మా బృందం అత్యంత అరుదైన, సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్స ప్రారంభించింది. మా ఆస్పత్రిలోని ప్రముఖ యూరో ఆంకాలజిస్టు డాక్టర్ రాజేష్ కూడా ఈ శస్త్రచికిత్స మొత్తంలో చాలా కీలకపాత్ర పోషించారు. 3-డి మోడల్ ఉండడంతో, కేవలం రెండు చిన్న రంధ్రాలు చేసి వాటి ద్వారా మొత్తం కణితిని అత్యంత కచ్చితత్వంతో తొలగించాం. కీహోల్ శస్త్రచికిత్స కావడంతో రక్తస్రావం కూడా చాలా తక్కువగానే జరిగింది. రోగి పూర్తిగా కోలుకోవడంతో మూడో రోజునే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశాం. ఇలా చేయడం ఇదే తొలిసారి ఈ కేసు చాలా చరిత్రాత్మకం. ఎందుకంటే.. ఇలాంటి కలిసిపోయి ఉన్న, పాన్కేక్ కిడ్నీల మధ్యలో ఏర్పడిన కణితిని ఇప్పటివరకు కేవలం ఓపెన్ పద్ధతిలోనే తొలగించారు. కీహోల్ శస్త్రచికిత్స చేయడం ఇప్పటివరకు ఎక్కడా లేదు. తొలిసారిగా ఏఐఎన్యూలోనే ఈ ఘనత సాధించగలిగాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వైద్యుల నైపుణ్యం కూడా తోడైనప్పుడే ఇలా చేయగలం. 3-డి మోడలింగ్ చేయగలడం ఇందులో అతిపెద్ద విజయం. దానివల్లే అన్నిరకాల సవాళ్లను మేం అధిగమించి, శస్త్రచికిత్సను విజయవంతంగా చేయగలిగాం అని డాక్టర్ ఎస్ఎం గౌస్ వివరించారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, యూరాలజీ, ఆంకాలజీ విభాగాల్లో అత్యుత్తమంగా ఏం చేయగలమో అన్నింటినీ చేయాలన్నది ఏఐఎన్యూలో మా అందరి ఏకైక లక్ష్యం. అందుకోసం అన్నిరకాల సరిహద్దులను చెరిపేందుకు మేం సదా సిద్ధం. ఈ విజయం మా బృందం నిబద్ధత, సమర్థత, అత్యంత సంక్లిష్ట కేసులను కూడా పూర్తి కచ్చితత్వంతో చేయగల సామర్థ్యాలకు మరో నిదర్శనం అని చెప్పారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ను అవిష్కరించిన కార్పోరేటర్ ప్రభుదాస్


కాప్రా,మేజర్ న్యూస్..మార్కండేయ పద్మశాలి సంఘం క్యాలెండర్ ను అదివారం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ తో కలిసి స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి తగిన కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడిచర్ల గోపాల్,ఉపాధ్యక్షులు మాకం అంజయ్య,కార్యదర్శి అముల శ్రీహరి,సూర్యప్రకాష్,కోశాధికారి గుర్రం సతీష్ కుమార్,సలహాదారులు మామిడాల శ్రీపతి,కోంపలి మోహన్ రెడ్డి,బేతి పాండు,దుడుకు లక్ష్మినారాయణ,గంజి విజయ్ కుమార్,సభ్యులు అడేవు పెంటయ్య,మాకం వినోద్ కుమార్,పడిగే జగన్నాథం,వుట్ట వెంకటేష్,నల్ల శ్రీధర్,బొద్దుల చంద్రశేఖర్,నాయకులు వెంకన్నగౌడ్,రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



### గురుస్వామి రేవూరి భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు ఘనంగా ప్రారంభం అయిన నిత్యా బిక్షా కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తన గురువు మధు నంబూద్రి గురుస్వామి ఆశీస్సులతో ప్రతి ఏటా ఏలూరు నగరం శనివారపుపేట రోడ్డు,శాతవాహన నగర్ 5వ రోడ్డులోని తపన ఫౌండేషన్ ఆఫీస్ రోడ్డులో వి. లక్ష్మినారాయణ నివాసంవద్ద తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీఅయ్యప్పస్వామి భక్తులకు,మకర జ్యోతి దర్శనమునలకు వెళ్ళె అయ్యప్పస్వాములకు డిసెంబర్,15వ తేదినుంచి జనవరి,5వ తేదివరకు దాతల సహకారంతో అయ్యప్పస్వాములకు "బిక్షా కార్యక్రమం"ను లాంఛనంగా గురుస్వామి రేవూరి భాస్కర్ గురుస్వామి ప్రారంభించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12.00 గంటలనుంచి 3.00 గంటలవరకు "బిక్షా కార్యక్రమం"ను చేపడుతున్నట్లు, ఈ బిక్షా కార్యక్రమానికి సుమారు వేయ్యి మందివరకు అయ్యప్పస్వామి భక్తులతోపాటు సివిల్ స్వాములు పాల్గొంటున్నారని, ఈ బిక్షా కార్యక్రమంలో మధ్యాహ్నం 4.00 గంటలవరకుసైతం కొనసాగుతుందని, బిక్షా అయిపోయేవరకు భక్తులకు బిక్షాను వడ్డిస్తున్నట్లు ఆయన చెప్పారు. 2025,జనవరి,5వ తేదిన రాత్రి 7.00 గంటలకు చేపట్టే పూజా కార్యక్రమంలో శబరిమలైలోగల శ్రీఅయ్యప్పస్వామివారిని కేరళ సాంప్రదాయ పద్ధతిలో అక్కడి పూజారులు ఏవిధంగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారో, అదేవిధంగా తమ సన్నిధానంలో శ్రీఅయ్యప్ప



మహాపడి పూజ,కలశ పూజ,పడిపూజ,భజన కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ 9951503910 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు. బిక్షా కార్యక్రమానికి రేవూరి ప్రదీప్కుమార్లు, సాయి మణికంఠ స్టూడియో ఫ్రొ. వలూరి నాగేశ్వర్రావు,అడబాల శ్రీరామ్కుమార్,ఈడ రాము, సాయి భవాని స్వామి తదితరులు తమవంతు సహకారం అందిస్తున్నట్లు గురుస్వామి రేవూరి భాస్కర్స్వామి చెప్పారు.

## కామ్రేడ్ వేల్పుల నరసింహకు శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: అబ్దుల్లాపూర్మెట్ మండలం సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా కామ్రేడ్ ఏల్పుల నరసింహ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


## గణితం తరహా అన్ని సబ్జెక్టులకు టాలెంట్ టెస్టులు అవసరం

### - ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జీ.రమేశ్




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్ష ఆదివారం హయత్నగర్ఎన్వీవెఎన్వెఎస్జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి.రమేశ్హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేశ్మాట్లాడుతూ ప్రస్తుతం గణితంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టుల మాదిరిగా మిగిలిన అన్ని సబ్జెక్టుల్లోనూ ప్రతిభా పరీక్షలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మిగిలిన అన్ని సబ్జెక్టుల్లోనూ ప్రతిభ చూపే అవకాశం ఉంటుందని, విద్యార్థులందరూ గణితంపై శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో టీఎంఎఫ్రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి సతీశ్ కుమార్, పరీక్షల కన్వీనర్ జి.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.యాదగిరి రెడ్డి, కే శ్రీనివాస్, సేవారత్న అవార్డు గ్రహీత నక్క శ్రీనివాస్ యాదవ్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన గణిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బుక్ఫెయిర్ సందడి



బుక్ఫెయిర్ ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరాపార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైంది. బుక్ఫెయిర్లో రాయలసీమ దివ్యజ్ఞాన సమాఖ్య,శ్రీరామకృష్ణమఠం,శివానంద సుపథ అసోసియేషన్, బుద్ధభూమి, యోగిరాజ్ శ్యామాచరణ్ మిషన్ ,ఆర్యసమాజం ,ప్రజాపితబ్రహ్మకుమారీ, ఖురాన్,బైబిల్ ప్రచార సంస్థలు.. తదితర ఆధ్యాత్మిక సంస్థల సాహిత్యం, సంస్థల కార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేక స్టాల్స్ను బుక్ఫెయిర్లో ఏర్పాటుచేసారు. విశాలాంధ్ర. ప్రజాశక్తి సంస్థల బుక్స్టాల్స్, ప్రజాసంఘాల రచనలు,మానవ హక్కుల వేదిక ప్రచురణలు,విరసం పుస్తకాలు, లెఫ్టిస్టు భావజాలం,దళిత సాహిత్యం,అంబేద్కర్రచనలు,విశ్వనాథ సత్యనారాయణ, చలం,జిడ్డుకృష్ణమూర్తి రచనలు, ఆంగ్లసాహిత్యం, బాలల కార్టూన్ పుస్తకాలు, సైన్స్పరికరాలు, డిక్షనరీలు,ఆధ్యాత్మిక,చరిత్ర,కళలపుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల యువ రచయితలు,సినిమా రచయితలు కొత్త కొత్త ప్రచురణసంస్థను ప్రారంభించారు. అజుపబ్లికేషన్స్, అన్వీక్షికి ప్రచురణలు..కొత్తరచయితల పుస్తకాలను అందుబాటులోకి తెచ్చింది. భారతప్రభుత్వం కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ప్రచురణలు, కేంద్రసాహిత్య అకాడమీ పుస్తకాలు,తెలుగు అకాడమీ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పుస్తకాల పండుగలో ప్రజలు పాల్గొని పుస్తకప్రపంచాన్ని వీక్షించి కొనుగోలుచేయాలని బుక్ఫెయిర్ కన్వీనర్ కవి యాకూబ్ పుస్తకప్రేమికలను కోరుతున్నారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు,బాలల వినోద కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు,కవలుకు సత్కారాలు..పూర్తిసాహితీవాతావరణం,పరిమళం కన్పిస్తుంది బుక్ఫెయిర్లో!

# దకాయిటీ గ్యాంగ్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ -సెంట్రల్ జోన్ -దోమలగూడ పోలీసులు

## కోటి 20లక్షల విలువైన బంగారు ఇతర వస్తువుల స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తాను చేస్తున్న బంగారు అభరణాల వ్యాపారంలో నష్టాలు రావడంతో,సొంత అన్న ఇంటికే కన్నేంచేసి,చోరీకి పాల్పడేందుకు ఏకంగా ఓ గ్యాంగ్‌నే తయారు చేసుకుని,చోరీకి పాల్పడిన దకాయిటీ గ్యాంగ్‌ను టాస్క్‌ఫోర్స్,సెంట్రల్ జోన్ టీమ్ పోలీసులుకల్సి, దోమలగూడ పోలీసుల సహకారంతో దకాయిటీ గ్యాంగ్‌ను పట్టుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశలంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ఈ దకాయిట్ గ్యాంగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఇంద్రజీత్ ఘోరాయ్,రంజీత్ ఘోరాయ్‌లు అన్నదమ్ములు.వీరిద్దరుకల్సి గత కొన్ని ఏళ్ళ క్రితం నగరానికి వలసగావచ్చి దోమలగూడలోని అర్వింద్‌నగర్‌లో వేర్వేరుగా బంగారు అభరణాల వ్యాపారాన్ని నడుపుతున్నారు. ఈ వ్యాపారంలో నిందితుడు ఇంద్రజీత్ ఘోరోయ్ తీవ్ర నష్టాలు రావడం,జల్సాలకు, క్రికెట్ బెట్టింగ్ ఇతర దురఅలవాట్లకు బానిసై ఆర్థికంగా ఎంతో దిగజారిపోయాడు. అదే రంజీత్ ఘోరాయ్ వ్యాపారంమాత్రం రోజు రోజుకు బాగా అభివృద్ధి చెందడమేగాక, ఆర్థిక ంగా ఏదుగుతూనే ఉన్నాడు. దీంతో రంజీత్ ఘోరాయ్‌మీద కసి పెంచుకున్న ప్రధాన నిందితుడు ఇంద్ర జీత్ ఓ పథకాన్ని రచించి, ఏట్లాగైన రంజీత్ ఘోరాయ్ వద్దనున్న బంగారు అభరణాలను దొంగతనం చేసేందుకు ఇతరుల సహకారం తీసుకున్నాడు. దకాయిట్ గ్యాంగ్‌కు ప్రధాన నిందితుడు ఇంద్రజీత్ ఘోరాయ్ (43),నమ్మిన బంటు సహచరుడు అయిన అల్తాఫ్ మహ్మద్ ఖాన్ (23),సయ్యద్ ఇర్ఫాన్ అహ్మద్ (44),అడ్వకేట్ మహ్మద్ నూర్ ఉల్లా (40),మిగతా అనుచరులు హబీబ్‌హుస్సేన్(35),షేక్ షబ్బీర్ (46),మహ్మద్ అర్బాజ్ (25),షోయబ్ ఖాన్ (22),గులాం మక్దుం (29),షేక్ ఉస్మాన్ (24),షేక్ అల్లాఉద్దీన్ (29),షేక్ అక్రమ్(21),షాబాజ్,నజీర్,జహీర్‌లుకల్సి దకాయిట్ గ్యాంగ్‌గా ఏర్పడి బంగారు అభరణాలను చోరిచేసి పరారీ కావడంతో, బాధితుడు రంజీత్ ఘోరాయ్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో, రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్,సెంట్రల్ జోన్ టీమ్ పోలీసులుకల్సి దోమలగూడ పోలీసులతోకల్సి చేపట్టి ఆపరేషన్ ఎంతో విజయవంతం కావడంతో,దకాయిట్ గ్యాంగ్‌ను పట్టుకుని,వారివద్దనుంచి ఒక కోటి 20లక్షల విలువైన బంగారు అభరణాలు ఇతర మారణాయుధాలను,కారును ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు,పరారీలోఉన్న మిగతా ముగ్గురు నిందితులకోసం గాలిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ దాడి కేసు సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ పర్యవేక్షణలో,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర,గాంధీనగర్ డివిజన్ ఏ.సి.పి. వై. మొగులయ్య,టాస్క్‌ఫోర్స్ ఇన్‌పెక్టర్,దోమల్‌గూడ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ముగ్గుల పోటీలు





మియాపూర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృాఎతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు. దీనిలో భాగంగా మియాపూర్ ప్రాంతంలోని సత్యకళ్యాణి అపార్ట్మెంట్ ఆల్విన్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృాఎజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు కస్తూరి, శ్రీదేవి, అంజలి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, నల్లూరి పట్టాభిరామ్, పాకాలపాటి శ్రీనివాస్, అంకమ్మ చౌదరి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ గో కాస్మో యాస్ట్రో స్పేస్ ఫెస్ట్



కొండాపూర్,మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద పాఠశాలల గొలుసు, ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ లోని లంగర్ హౌస్ విద్యార్థులలో అంతరిక్షంపై ఉత్సుకత ఉత్సాహాన్ని రేకెత్తించడానికి రూపొందించిన భారతదేశవు అతిపెద్ద ఖగోళ శాస్త్ర ఫెస్ట్ గో–కాస్మోను నిర్వహించింది. డిసెంబర్ 20 నుండి 22, 2024 వరకు ఆర్కిడ్స్ కొరాడి రోడ్ క్యాంపస్లో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన మూడు రోజుల ఆస్ట్రో–ఫెయిర్, అన్ని వయసుల అంతరిక్ష ప్రియులను ఒకచోట చేర్చి, విశ్వంలోని అద్భుతాలపై ఆసక్తిని రేకెత్తించింది.అంతకుముందు, గో కాస్మో–సీజన్ 1 బెంగుళూరు, ముంబై, పూణే, చెన్నై, కోల్కతా, గుర్గావ్, సోనిపట్, జైపూర్, జోధ్పూర్ ఇండోర్లలో జరిగింది, అన్ని నగరాల్లో మొత్తం 30,000 మందికి పైగా పిల్లలు పాల్గొన్నారు. ఈ ఈవెంట్లో ఏలియన్ ఎన్కౌంటర్, ప్లానెటరీ పాండర్, గ్రావిటేషనల్ జిమ్, కామెట్ క్రాఫ్టింగ్, కాస్మిక్ కొలైడర్, వర్చువల్ వాయేజర్, స్టెల్లార్ స్పెక్టాకిల్, స్టార్ సీకర్ మరియు స్పిన్నింగ్ స్పేస్షిప్ వరాప్ వంటి ఆకర్షణీయమైన కార్యకలాపాలు ఉన్నాయి. ప్రతి కార్యాచరణ పాల్గొనేవారిని ఆకర్షించడానికి మరియు ఖగోళ శాస్త్రంపై వారి అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించబడింది. ఆస్ట్రో–ఫెయిర్ గో–కాస్మో చిన్నప్పటి నుండే పిల్లలకు ఖగోళశాస్త్రం పట్ల ప్రేమను కలిగించడం లక్ష్యంగా పెట్టుకుంది.



వెనకబడిన తరగతుల ముద్దుబిడ్డ బీసీ జాతీయ నాయుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను ఆదివారంఅల్లాపూర్ డివిజన్ బీసీ నాయకులు నార్లపురం శ్రీనివాస్, సుంకన్న, సుదర్శన్ ముదిరాజ్, దామోదర్ నేత మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సాలువాతో ఘనంగా సత్కరించారు.
**– అల్లాపూర్, మేజర్‌న్యూస్**

# భారత రాష్ట్రపతి ద్రైపది ముర్ము గారిని కల్సిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నగర పర్యటనకు విచ్చేసిన భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముగారిని సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్చం అందజే శారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా భారత రాష్ట్రపతి గారికి శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధభూమిలో తన విశ్వరూపాన్ని ధరించి,అర్జునుడికిక భగవద్గీతను బోధిస్తున్న విరాట్ మూర్తి రూపాన్ని ప్రత్యేకంగా బహుకరించారు. ఈ సందర్భఃగా హర్యానా రాష్ట్రంలో అంతర్జాతీయ గీతా మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహించడం జరిగిందని ఆయన ప్రత్యేకంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముగారికి వివరించారు.





మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పి.వి.రావు 19వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల అలంకరణ చేయడం జరిగగింది. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబొండ డివిజన్ అధ్యక్షులు పవనం శివ శంకర్ మాల (బొట్టు శివ) ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై భీమ్ యాదగిరి, దశరథం, తిరుపతి, సంపత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.
**–అల్లాపూర్, మేజర్‌న్యూస్**

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాం గూడ కి చెందిన బజరావు నర్స్ బాయి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి,ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృాఎషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ , అనిల్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగారు భవిష్యత్ ను ఇవ్వాలని మనసారా కోరుతున్నా

**● మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో పౌరుడిగా ఎదగాలని కోరుతున్నా**

**● కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థిని లు నిరంతరం శ్రమించాలి : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించి కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం తో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన



సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు.తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు.క్రీడలలో బ్యాడ్మెంటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇస్తామన్నారు.చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు.మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ...దేశప్రగతి విద్యార్థుల తరగతిగదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యను ఇష్టత తో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యాలను



ప్రశంసించారు. నరసాపురం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల,క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఘనంగా సన్మానించారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రెటరీ అలుగు వర్షిణి అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో వ్యవస్థ లేక గ్రామాల్లో చాలా తప్పిదాలు

**- రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ - వీఆర్ఏ, వీఆర్వోలు లేకుండా రెవెన్యూను ఊహించలేం - రానున్న రోజుల్లో 11 వేల మంది వీఆర్వోలు - భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం - తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి**



పటాన్ చెరు మేజర్ న్యూస్...వీఆర్వో వ్యవస్థ లేక గ్రామాల్లో చాలా తప్పిదాలు జరుగుతున్నాయని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి అన్నారు. రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ ఉన్నదని ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం పటన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 30 వేల మంది వీఆర్వో, వీఆర్ఏలను గత ప్రభుత్వం తొలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మందిని ఇతర శాఖలకు బదిలీ చేసి రెవెన్యూశాఖలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారి మనుగడ లేకుండా చేసిందని దుయ్యబట్టారు. వీఆర్ఏ, వీఆర్వోలు లేకుండా రెవెన్యూ శాఖను ఊహించలేమని అన్నారు. మళ్లీ రెవెన్యూ శాఖలోకి 11 వేల మంది వీఆర్వోలు రానున్నారని, ఇక ప్రతి గ్రామంలోనూ కనిపిస్తారని చెప్పారు. ఈ పరిణామం తో పాటు భూ భారతిని తీసుకురావడం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరెడ్డి తోనే వీఆర్వో వ్యవస్థ పునరాగమనం సాధ్యపడుతుందన్నారు. అన్యాయంగా వీఆర్ఏలను గెంటి వేశారని తెలిపారు. ఇతర శాఖలలో పని చేసుకుంటూ అక్కడ అవమానాలు పడుతున్నారని అన్నారు. ఈ రోజు ఈ సమావేశం చూస్తుంటే మళ్లీ రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు. మా బాధంతా మీ కోసమే, ఎన్ని జిల్లాలు తిరిగినా కూడా మేమంతా మీకోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ మాట్లాడినా, ఏ స్టేజి మీద ఉన్న, ఏ వేదికపై ఉన్న, ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన వీఆర్వో, వీఆర్ఏ గురించి మాత్రం గట్టిగా మాట్లాడుతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా మన రెవిన్యూ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని తెలుసుకోవాలని తెలిపారు. భూమిశిస్తూ ఉన్నప్పటి నుంచి మనము భూములను లెక్కేసినం, సర్వే చేసినం ఏ రైతుకు ఎంత భూమి ఉంది అని లెక్కలు రాసినం అని ప్రస్తావించారు. మేమందరం మీకు అండగా ఉంటామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం పలువురు తహశీల్దార్లు రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు ఎదురుకొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పుల్ సింగ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.బిక్షం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాత చౌహాన్, తహశీల్దార్లు, గతంలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు, వివిధ రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాలి జన్మదిన వేడుకలు

పటాన్ చెరు మేజర్ న్యూస్..ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్కుమార్ జన్మదినం పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరులోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్కుమార్ వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది తన పుట్టిన రోజు సందర్భంగా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పటాన్ చేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ ,జిల్లా



అధ్యక్షుడు నర్సింహా రెడ్డి , సంజీవ రెడ్డి , మైనార్టీ నాయకులు మథిన్, షకీల్ , తదితరులు పాల్గొన్నారు

## బీహెచ్ఈఎల్ సెకండరీ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- 1979 బ్యాచ్ లో ఒకరుగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- ఎంతో ఉత్సహాంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : రామచంద్రాపురం పట్టణ పరిధిలోని బీహెచ్ఈఎల్ సెకండరీ హైస్కూల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్






రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను ఆరోతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బీహెచ్ఈఎల్ సెకండరీ హై స్కూల్ చదివానని అన్నారు. 1979 బ్యాచ్ లో తాను ఒకరినని సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజు పూర్వ విద్యార్థుల కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు చాల సంతోషంగా ఉందని అన్నారు. నేను ఈ పాఠశాలలో క్రికెట్ ఆడుకున్నానని అన్నారు. తాను ప్రభుత్వం లొ ఉన్నాను కాబట్టి పాఠశాల అభివృద్ధి కోసం ఏదైనా అవసరం ఉంటె పని చేస్తానని హామీ ఇచ్చారు. తనకు పాఠశాలతో ఉన్న బంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం 1979 తన బ్యాచ్ మెంట్స్ తో కలిసి ఫోటోలు దిగారు.

## గంజాయి తాగుతూ విక్రయిస్తున్న ఇద్దరి నిందితుల అరెస్టు చేఃసిన మర్కుక్ పోలీసులు

**ఇద్దరు నిందితుల నుండి 76 గ్రాముల గంజాయి స్వాధీనం**



మర్కుక్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కర్కాపట్ల గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తూ విక్రయిస్తూ ఉన్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు శనివారం సాయంత్రం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు సిబ్బంది మరియు మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆయన సిబ్బందితో కలిసి గంజాయి సేవిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 76 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ప్రారంభించారన్నారు ఇద్దరు నిందితుల వివరాలు గీర్మిల్ల సాయిమధు తండ్రి లేట్ ఆగమయ్య , వయస్సు: 19 సంవత్సరాలు, నివాసం కర్కపట్ల, మండలం మర్కుక్ జిల్లా సిద్దిపేట. సారా మహేష్ తండ్రి మల్లేష్, వయస్సు 19 సంవత్సరాలు, నివాసం కర్కపట్ల, మండలం మర్కుక్, సిద్దిపేట్ జిల్లా.
పై ఇద్దరు నిందితులను మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆదివారం అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగింది. గ్రామాలలో ఇతర ప్రదేశాలలో ఎవరైనా అక్రమంగా గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.